# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 05 జులై , 2025 | పేజీలు : 06





సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల

# తండ్రిని హత్యచేసిన కేసులో కొడుకు అరెస్టు

### భూవివాదమే హత్యకు కారణం
### విలేకరుల సమావేశంలో వివరాలు
### వెల్లడిస్తున్నజిల్లా ఎస్‌పి కె.నర్సింహా

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కోదాడ నియోజకవర్గంలోని మోతె మండలం నాగయ్యగూడెం గ్రామానికి చెందిన నిమ్మరబోయిన వెంకన్న (60) ఈనెల 2వ తేదీన హత్యకు గురయ్యాడు. ఈ హత్య కేసును మోతె పోలీసులు త్వరితగతిన చేదించారు. భూ వివాదమే హత్యకు కారణమని, కన్న కొడుకు అతన్ని కడతేర్చినట్లు తేల్చారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి కె.నర్సింహా వివరాలు వెల్లడించారు. నాగయ్యగూడెం గ్రామానికి చెందిన నిమ్మరబోయిన వెంకన్న విభాళాపురం గ్రామ శివారులో మామిళ్లగూడెం వెళ్లే రోడ్డు మార్గంలో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడి ఉన్న విషయం స్థానికులు  పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతోహుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని  అతన్ని చికిత్స కోసం సూర్యాపేట ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న వెంకన్న అదేరోజు మృతి చెందాడు. మృతుడి కుమార్తె స్వరూప ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోతె పోలీసులు హత్యకేసు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు.



వెంకన్నకు గ్రామంలో 4 ఎకరాల 29 కుంటల వ్యవసాయ భూమి ఉండగా, తన ఇద్దరు కుమారులకు తనకు మద్య గత కొన్ని నెలలుగా వివాదం జరుగుతుంది. ఐదు నెలల క్రితం పెద్ద మనషుల సమక్షంలో తల్లిదండ్రులకు ఎకరం, ఇరువురి కుమారులకు ఎకర్నన చొప్పున, కుమార్తె 29 కుంటల భూమిని పంపకాలు చేసి అగ్రిమెంట్ రాసుకున్నారు. ఈ భూమిని తన తండ్రి పట్టాలు చేయలేదని మృతుడు వెంకన్న తన వాటకు వచ్చిన ఎకరం భూమిని కూడా తనకు అప్పులు అయ్యాయని అమ్ముకున్నాడు. ఈ విషయంలో తండ్రిపై  కోపంతో అతని కుమారుడు గంగయ్య ఆయన చంపుతానంటూ  గొడ్డలి చేతపట్టుకుని  బైకుపై ప్రతిరోజు తిరుగుతున్నట్లు చెప్పారు. తన తండ్రి నాగయ్య టివిఎస్ మోపైడ్ నెంటిఎస్ 29ఎఫ్ 4047తో వెళ్తుండగా కొడుకు గంగయ్య అతడిని చూసి తన వెంట తెచ్చుకున్నగొడ్డలితో  మామిళ్లగూడెం సమీపంలో దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. దీంతో అతడు అక్కడికక్కడే  పడిపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. తండ్రిని హత్య చేసిన కొడుకు గంగయ్యను మోతె ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి అదుపులోకి విచారించారు. తానే తనతండ్రిని హత్య చేసినట్లు అంగీకరించారు. అనంతరం కోర్టుకు రిమాండ్ చేశారు.  కేసును త్వరితగతిన చేదించిన మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి ని, కేసును పర్యావేక్షణ చేసిన కోదాడ డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డిని ఎస్‌పి అభినందించారు.



### తెలంగాణ చైతన్య జ్వాల
# దొడ్డి కొమరయ్య

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య అని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరవీరులు దొడ్డి  కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.  ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, నాయకులు చిలకరాజు శ్రీను, కొమరాజు వెంకట్, పరికే భరత్, వింజమూరు వెంకన్న, చందమల్ల నవీన్, వెంకన్న, ఎర్రమాద శేఖర్, సందీఫ్, నిగిడాల శేఖర్, బొమ్మ ఉపేందర్ పాల్గొన్నారు.

### కొమరయ్య ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం/మునుగోడు:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి సిపిఐ మండల సమితి కేవైసిఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు లాలు,మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య,ఈదులకంటి కైలాస్, ఉప్పునుతుల రమేష్,కేవైసీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, మండల అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, నాయకులు మాల్గ యాదయ్య, బండారు మహేష్, పరమేష్, నాగరాజ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి శంకర్, ఏఐటియుసి మండల కార్యదర్శి బెల్లం శివయ్య, కురుమూర్తి, ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.



# బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం పూర్తిగా అందించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** యాసంగి 2023/24 సీజన్కు సంబంధించి బకాయిలో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం (డిఎంఆర్)ను మిల్లర్లు తక్షణమే పూర్తిగా అందజేయాలని, అలాగే ఖరీఫ్ మరియు రబీ 2024/25 సీజన్లకు సంబంధించిన బియ్యం డెలివరీలను వేగవంతం చేయాలని రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్లో నిర్వహించిన రైస్ మిల్లర్ల జిల్లా సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లర్లు తమ మిల్లు సామర్థ్యం మేరకు సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి సమయానికి అందజేయాలని కోరారు. అలాగే మిల్లర్లు తమకు అప్పగించిన ధాన్యం పరిమాణానికి తగినట్టుగా బియ్యం సరఫరా చేసుకోవాలని, తమ బాధ్యతగా  భావించాలని ఆయన  మిల్లర్లకు సూచించారు. ఎఫ్సీఐ అధికారులు డెలివరీలకు అనుగుణంగా తగిన సంఖ్యలో గోదాములను ఏర్పాటు చేసి, జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలి అని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో ఎఫ్సీఐ, ఎస్డబ్ల్యూసీ అధికారులు, గోదాం యజమానులు,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ డి. హరికృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం. రోజారాణి,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# భిక్క్యతండా రోడ్డు నరకయాతన

### రెండు కిలోమీటర్లు బురదమయం
### ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు వేయాలని గ్రామస్తుల వేడుకోలు

**ప్రజాపక్షం/మోతె:** భిక్యతండా నుండి మోతె రోడ్డు గుంతలతో నీరు నిండి అస్తవ్యస్తంగా తయారైంది. ఈరోడ్డు మీద నడిచి వెళ్లాలన్న, వాహనాలు వెళ్లాలన్న నరకయాతన  పడాల్సిందే. భీక్యతండా  నుండిమోతె మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి ఇప్పుడు ఈ రహదారి ప్రయాణికులకు నడక నరకయాతన చూపిస్తుంది. చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడే. ఈ రహదారిపై నడవాలన్న ప్రయాణికులకు వెన్నతో విద్య పెట్టుకున్నట్లే ఉంటుంది. రోడ్డు అంతా చెవరును తలపించే విధంగా పెద్ద పెద్ద గుంతలతో నీరు నిండిపోయి ప్రతి అడుగులో ప్రమాదం పొంచి ఉంది. ఈ మార్గం నుండి ముఖ్యంగా తండా ప్రజలు మండల కేంద్రానికి, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎటు చూసిన మెల్లగా వెల్లలేదు. తిప్పుకొని మల్లలేని స్థితి. ఆటోలు గాని, ద్విచక్ర వాహనాలు చినుకు పడితే ఈ రోడ్డు గుంతలను తప్పించుకునేందుకు తీవ్రంగా కష్టపడాల్సి వస్తుంది. వానకాల ఆరంభం కావడంతో గుంతలు నీటితో నిండిపోయి పూర్తిగా బురదమయంగా మారింది. ఇది అత్యంత అవసరమైన రోడ్డు అని, రోడ్డు మార్గం కనుక ప్రయాణం తప్పదుని, గిరిజన తండా వాసులు దీని పరిస్థితి దయనీయంగా ఉందని



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భీక్యతండా నుండి మోతె మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల మేర బిటిరోడ్డుకు కోటి 46 లక్షల వ్యయంతో మంజూరు అయిందని స్థానిక కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మోతె మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల ముందు చెప్పారు. ఈ రోడ్డు పని ప్రదేశాన్ని కాంట్రాక్టర్‌ల నుంచి పిఆర్ఎఈ రంగారావు తన పర్సంటేజీని చూసుకుని పని ప్రదేశాన్ని మార్చడంతో భీక్యతండా ప్రజలకు శాపంగా మారిందని అధికారులు మారారు. ఇప్పటికైనా మండల ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి బిటిరోడ్డు వేయించాలని తండా ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థి సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నిరుద్యోగులు చలో సచివాలయం కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్, తోపాటు పట్టణ అధ్యక్షుడు అంబటి ప్రణీత్,నకెరేకల్ మాజీ అధ్యక్షుడు జెట్టి శివ ప్రసాద్, నార్కెట్పల్లి మండల అధ్యక్షుడు షరీఫ్,ఉపాధ్యక్షుడు చింత మధుల ను టూ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేసిందని వారు ఆరోపించారు.

## ఖర్గే సమావేశానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** హైదరాబాదులోని ఎల్ బిస్టేడియంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొనే సమావేశానికి శుక్రవారం నల్లగొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు జెండా ఊపి హైదరాబాదుకు తరలి వెళ్లే వాహ న ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, పలువురు మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు,,మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వెంకటేశ్వరచారి

**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఇటీవల నూతనంగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును శుక్రవారం హైద్రాబాద్లోని ఆయన నివాసంలో రామన్నపేట బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కటుకూరి భిక్షపతి, కొమ్ము యాదయ్య, నకిరేకంటి సుదర్శన్, కోనూరు సుధాకర్, గుండాల అంజయ్య, రాజన్న, రమేష్, భాస్కర్, వెంకటేష్యాదవ్, కృష్ణమాచారి, లింగస్వామి, రవి, హరిబాబు, యాదాసు లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిఎఎస్ పిల్లలపై వివక్షత విడనాడాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులపై ఆల్ఫా స్కూల్ యాజమాన్యం వివక్షతకు పాల్పడుతుంది ప్రభుత్వ వెంటనే పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. దళిత విద్యార్థులపై వివక్షత చూపడానికి నిరసిస్తూ శుక్రవారం పట్టణంలోని ఆల్ఫా పబ్లిక్ స్కూల్ ఎదుట పేరెంట్స్, విద్యార్థుల అ ధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పేరెంట్స్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లలో దళిత విద్యార్థులకు ఉన్నత విద్య చదివించాలనే లక్ష్యం బూడిదలో పోసిన పన్నీరు లాగా మారుతుందన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న ఆల్ఫా పబ్లిక్ స్కూల్లో దళిత విద్యార్థులకు బుక్స్ ఇవ్వకుండా అందరినీ ఒకే క్లాసులో కాకుండా దళిత విద్యార్థులను సపరేట్గా కూర్చోబెట్టడాన్ని తీవ్రంగా ఖండిచారు. అదేవిధంగా విద్యార్థులకు సరిగా వసతులు కల్పించకపోవడంతో నెల రోజులుగా తల్లిదండ్రులు ఎంతో మనోవేదనకు గురై ఈరోజు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పెద్ద



ఎత్తున ఆల్ఫా స్కూల్ ముందు ధర్నాకు దిగరు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ మండల కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్, పేరెంట్స్ బండారు శంకర్,కత్తుల శివ, టి రవితేజ,దార్ల రాజు,పేర్ల నరసింహ,కట్టా నవీన్,జి శ్రవణ్ వెంకటేష్, బాబురావు, రాజు,ఎం రజిత,మేడిపల్లి పల్లవి,అరుణ,మేడిపల్లి, లక్ష్మీ జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలు మూసివేయాలని బిఆర్ఎస్ నిరసన



**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ రోడ్ లోని బ్రిడ్జి, ఆర్కె హాస్పిటల్ ముందు రోడ్డు గుంతల మయంగా మారడంతో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కాజా అజముద్దీన్ తో కలిసి సిమెంట్ కంకరతో గుంతలు మూసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పట్టణ యూత్ అధ్యక్షులు పెంట నితీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం గడుస్తున్న భువనగిరి శాసనసభ్యులకు ఇలాంటి ముఖ్యమైన పనులను చేయడం మానేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన పనులకు మళ్లీ కొబ్బరికాయలు కొడుతూ తిరగడమే సరిపోతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, ఎండి.ముజీబ్, రామ కృష్ణ, వేముల కృష్ణ, మనీష్, పోకలశివ, సైదులు, బురాన్, శ్రవణ్, విక్రాంత్, వసీమ, వినోద్, రొయ్యల పవన్, యువజన నాయకులు పాల్గొన్నారు.

## బైకు దొంగ అరెస్టు.. రెండు బైక్లు స్వాధీనం

### రిమాండ్కు తరలింపు



**ప్రజాపక్షం/నందికొండ:** బైకు దొంగను అరెస్టు చేసిన ఘటన నందికొండ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం సిఐ శ్రీను నాయక్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి తెలంగాణ అంతర రాష్ట్ర పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద తమ పోలీసు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఒక వ్యక్తి తమను చూసి హఠాత్తుగా తను నడుపుతున్న బైకును వెనక్కి తిప్పిపారిపోతుండగా అతని కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతోవెంటనే తాము అప్రమత్తమై ఆ వ్యక్తిని వెంబడించి అదుపులోకి తీసుకుని ప్రశ్నించగాఅతని పేరు రమావత్ రాము తను చందంపేట మండలం, జగన తండా గ్రామానికి చెందిన వాడినని తెలిపాడని ద్విచక్ర వాహన పత్రాలు అడిగితే ఏవేవో కారణాలు చెబుతూ తటపటాయించడంతో గట్టిగా నిలదీసి విచారిస్తే తాను నడుపుతున్న పల్సర్ బైక్ గత నెల జూన్ 3న నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో రాత్రి దొంగిలించి ఇంటిలో దాచిపెట్టి ఇప్పుడు దీనిని మాచర్లలో అమ్మకానికి తీసుకు వెళ్తున్నట్లు తెలిపాడని అదే విధంగా రెండు రోజుల తేడాతో మరో పల్సర్ బైక్ నుమాచర్లలో దొంగిలించి దానిని తన స్వగ్రామంలోని ఇంట్లో దాచిపెట్టినట్లు తెలిపాడని అన్నారు. తాను నడుపుతున్న బైక్ తో పాటు తన స్వగ్రామంలో దాచిపెట్టిన బైకును కూడా స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## హైదరాబాద్కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** హైదరాబాదులో పార్టీ కేంద్ర నాయకత్వం శుక్రవారం తలపెట్టిన భారీ బహిరంగ సభకు పోచంపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పకీరు నర్సిరెడ్డి జగన్ రెడ్డి, అతను అధ్యక్షులు భారత్ లవ కుమార్, బండారు ప్రకాశ్ రెడ్డి, జగత్ పల్లి మహేష్ యాదవ్ ఉన్నారు.



## గురుకుల పాఠశాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను శుక్రవారం జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల హాజరు శాతాన్ని, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు, ఆ తర్వాత పాఠశాలకు కావలసిన మరుగుదొడ్ల సదుపాయాలు, నీరు విద్యుత్ సరఫరా, పెయింటింగ్ కు సంబంధించి అవసరాలు ఏవైనా ఉంటే తెలపాలని వాటిని అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన అన్నారు. అందుకు ప్రిన్సిపాల్ రవికుమార్ స్పందిస్తూ ప్రస్తుతానికి పాఠశాలకు అన్నీ సౌకర్యాలు సక్రమంగానే ఉన్నట్లు తన అభిప్రాయాన్నిజాయింట్ కలెక్టర్ కు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట ఎంఈఓ తరి రాము,కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడికి మెరుగైన అడ్మిషన్లు : ఎంఇఒ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలో నిర్వహించిన ముందస్తు బడిబాట, జూన్లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంతో కొంతమేరా సత్ఫలితాలు వచ్చాయని ఎంఈవో గవ్వ జ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ప్రైవేట్ బడుల నుంచి ప్రభుత్వ బడులకు అడ్మిషన్లు పెరిగాయని అన్నారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల నుంచి 249 అడ్మిషన్లు, ప్రభుత్వ పాఠశాలల నుంచి 420 అడ్మిషన్లు మొత్తం 669 అడ్మిషన్లు రావడం జరిగిందన్నారు. ఇస్కిళ్ల ప్రాథమిక పాఠశాలకు ప్రైవేట్, ప్రభుత్వ అడ్మిషన్లు కలిపి 125 అడ్మిషన్లు, కక్కిరేని ప్రాథమిక పాఠశాలకు 44, మునిపంపుల ఉన్నత పాఠశాలకు 31, ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలకు 39, వెల్లంకి ఉన్నత పాఠశాలకు 34, వెల్లంకి ప్రాథమిక పాఠశాలకు 37, రామన్నపేట హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు 37 అడ్మీషన్ల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 26, బాలికల ఉన్నత పాఠశాలకు 24, కొమ్మాయిగూడెం ఉన్నత పాఠశాలకు 18, సిరిపురం ప్రాథమిక పాఠశాలకు 17 అడ్మిషన్లు పెరిగాయని అన్నారు. అడ్మిషన్ల సంఖ్య మరింత పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫాం, పోషకాలతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు.

## అల్లూరి పోరాటం భావి తరాలకు స్ఫూర్తి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జయంతిని ఆయన విగ్రహానికి సిపిఐ సీనియర్ నాయకులు డిసిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య సింహాసనాన్ని గడగడ లాడించిన గొప్ప మహనీయుడు అల్లూరి భావితరాలకు స్ఫూర్తి అని అన్నారు. కొండ కోనలో నివసిస్తున్న అమాయక గిరిజన ప్రజలను హింసిస్తున్న కాలంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వాదుల గుండెల్లో నిద్ర పోయాడని గుర్తు చేశారు. నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పందుల యాదగిరి, రాపర్తి సత్యనారాయణ, గంగపురం సాయికుమార్, మొగుదాల ప్రదీప్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమిద్దాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బావండ్ల పాండు, రామ్మూర్తి, వెంకన్న, రవినాయక్, రమేష్, రామచంద్ర, బాషా తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బీసీ భవనంలో బీసీ హక్కుల సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కోకన్వీనర్ చేగొండి మురళీయాదవ్, బీసీ జేఏసీ కోకన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ సంఘం నాయకులు జ్వాలా, కస్తూరి ప్రభాకర్, బంటు కవిత, కె.సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలో దొడ్డి కొమరయ్య విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిసిపి రాష్ట్ర కార్యదర్శి కే పర్వతాలు, రైతాంగ వేదిక రాష్ట్ర కన్వీనర్ గూడూరు జానకిరామ్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ నేడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో దేశంలో దోపిడి, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర నాయకులు ఇందూరు సాగర్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి పోలే పవన్,వంగూరు నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తోలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని విగ్రహానికి పూలమాలలు వేసి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక భాస్కర్ మాట్లాడుతూ భూమి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణ త్యాగం



చేసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు దేశిడి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కలకొండ సంజీవ, వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, రాపర్తి సత్యనారాయణ, మొగు దాల సత్తయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, చిలువేరు అంజయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య అని బిసి హక్కుల సాధన సమితి నాయకులు ఇనుగుర్తి వెంకటరమణచారి, నిగిడాల వీరయ్యలు అన్నారు. శుక్రవారం కోదాడలో దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బిసి హక్కులసాధన సమితి నాయకులు దేశగాని సైదులు, సాదె నాగేశ్వరరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి** : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి ఈరోజు జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్ మాట్లాడుతూ1944 భువనగిరి ఆంధ్ర మహాసభలో రావి నారాయణరెడ్డి పిలుపుతో కడవెండి గ్రామం అగ్నిశికగా మారిందని నిజాం నిరంకుశ రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని గుర్తు చేశారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వారి చిత్రపటానికి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ మండల, పట్టణ కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, నాయకులు కోర సామేలు, పూలమాలలు సమర్పించిన వారిలో ఉన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భూస్వాముల, దొరల అరాచకాల నుంచి విముక్తి కోసం విరచిత పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా తజ్పూర్ గ్రామంలో మన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన పోరాతత్వంని గుర్తు చేశారు.



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా రైతులను కూలీలను పేదలను ఏకం చేసి దున్నేవారికి భూమి కావాలని సాయుధ పోరాటం నడిపి పోరాటంలో తొలి అమరుడు అమరజీవి కామ్రేడ్ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో మరో మారు భూ పోరాటాలను కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణంలోని కంధాల రంగారెడ్డి స్మారక భవనం సంఘం కార్యాలయంలో అమరజీవి దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ సదస్సు రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు అధ్యక్షతన దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, యాట బాలరాజు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్** : తెలంగాణ సాయుధ పోరాటలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ రమేష్ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య వర్ధంతి నిర్వహించారు. అనంతరం ఆయన 79 వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు అయోధ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ** : సిపిఐ కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య భూమి కోసం,భుక్తి కోసం,బానిస సంకెళ్ల విముక్తి కోసం ఆయన చూపిన స్ఫూర్తితో దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈదుల బిక్షంరెడ్డి,జక్కుల అంజయ్య,ఎరుకుల యాదయ్య,ఎండి నజీర్,మాధగోని నరసింహ,అల్వాల నరసింహ, రవి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి**: భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని, ఆయన పోరాటం మరువలేనిదని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం యల్లయ్య, ఉప్పల సోమయ్య, ఓరుగంటి అంతయ్య, రామచంద్రు, మల్లయ్య, మోహన్ పాల్గొన్నారు.



## క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి చర్యలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జిల్లాలోని క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు డీఎస్‌డీవో ఎండి.అక్బర్అలీ తెలిపారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియాన్ని ఆయన సందర్శించగా క్రీడాకారులు ఆయనకు స్వాగతంపలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు సాధన చేయాలంటే ప్రాంగణాలు ఎంతో అవసరమని, అందుకు తగినట్లుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాభివృద్ధికై ప్రత్యేక క్రీడా పాలసీ రూపొందించాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు గ్రౌండ్‌కు కూలిన ప్రహారీ గోడను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో రామకృష్ణ, రవీందర్‌గౌడ్, మురళీయాదవ్, ఆతిఫ్, శ్రీనివాస్, శంకర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం ఎంపిడివో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇండ్లను నిర్మించుకోవాలని, లబ్దిదారులు త్వరితగతిన ఇండ్లను నిర్మించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం డ్రై ఫ్రైడే సందర్భంగా మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మునీవర్, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ ప్రజా పాలన లోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని మాజీ ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాజీనగర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఎంఎల్‌ఏ బాలునాయక్ నేతృత్వంలో దేవరకొండ నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, గాజీ నగర్ మాజీ ఎంపిటిసి లక్కిదాస్‌నాయక్, సైదానాయక్, యూత్ అధ్యక్షుడు మంగ్యానాయక్, ఏకుల సురేష్, బచ్చనబోయినఅనిల్, నేతాళ్ళ రాంబాబు, శ్రీను, వెంకటయ్య, ఈశ్వర్, అంజయ్య, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.లక్ష విరాళం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి బిఆర్ఎస్ నాయకులు రైతు సంఘం మాజీ కోఆర్డినేటర్ బోక్క జయపాల్ రెడ్డి ఆలయ నిర్వాహకులకు రూ.లక్ష చెక్కును వారికి అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆల్వా మోహన్ రెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌వి విద్యార్థి యువజన నాయకులు ముందస్తు అరెస్టు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** తెలంగాణ నిరుద్యోగ జేఏసీ పిలుపు మేరకు టియస్‌పియస్‌సి ముట్టడికి వెళ్తున్న బిఆర్‌యస్‌వి, బిఆర్‌యస్ యువజన నాయకులను నార్కట్‌పల్లి పట్టణంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరికాదని బిఆర్‌ఎస్ యువజన మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ అన్నారు . ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేసిందని, ఈనేపథ్యంలో బిఆర్‌యస్ పార్టీ తలపెట్టిన చలో సెక్రెటేరియట్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భగ్నం చేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అనేక జిల్లాల్లో నిరుద్యోగులు హైదరాబాద్ రాకుండా ముందుగానే నిర్భందింబడమే దారుణమైన మైతే, శుక్రవారం సచివాలచయానికి గోడు చెప్పుకునేందుకు వచ్చిన వారిని కూడా అరెస్టు చేయడం దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. అరెస్టు చేసిన వారిలో నడింపల్లి నరేష్ యాదవ్, వాడపల్లి నవీన్, బోయపపల్లి సాయి కుమార్ తదితరులు ఉన్నారు.

## వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని భారత్ వికాస్ పరిషత్ కొమురం భీం శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకుని యువరాజు అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం భారత్ వికాస్ పరిషత్ కొమురం భీం చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చినుకని యువరాజు మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త, యువతకు మార్గదర్శకుడని అన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆత్మబలంతో కూడిన సందేశాలు ప్రతి యువకుల్ని మార్గదర్శనం చేస్తాయని తెలిపారు. భారత ఆధ్యాత్మిక గొప్పదాన్ని చాటిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు. భారతీయ సంస్కృతి ఆధ్యాత్మికత గొప్పతనాన్ని, యువతలో స్ఫూర్తి నింపే ఆయన బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి శాఖ అధ్యక్షులు చికూరు వెంకటేశం గౌడ్, కార్యదర్శి మేదనూరి గణేష్, రాచమల్ల వెంకన్న, బొల్లమోని శ్రీశైలం, గట్టు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ముందస్తు అరెస్టులో ప్రజా ఉద్యమాలను ఆపలేరు



**ప్రజాపక్షం/చివ్వెంల:** జాంబో ఉద్యోగ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని, అక్రమంగా ముందస్తు అరెస్టులో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు అన్నారు. శుక్రవారం నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ లను విడుదల చేయాలని టిఎస్‌పిఎస్‌సి కార్యాలయ ముట్టడి పిలుపు సందర్భంగా వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరమే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, ప్రతి సంవత్సరం జూన్ 2 నాటికి ఉద్యోగాలను భర్తీ చేస్తామని నిరుద్యోగులకు నిరాశ మిగిల్చడం బాధకరమన్నారు. జాబ్ క్యాలెండర్‌తో సంబంధం లేకుండా జాంబో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు విద్యా నైపుణ్యాలను పెంచుకోవాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పాఠశాల నుండే విద్యార్థులు, విద్యా నైపుణ్యాలను పెంచుకోవాలనే ఉద్దేశ్యంతో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లక్షమంది విద్యార్థులను కలిసి వారి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో యువ వికాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మొదటి లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ కె.విప్రసాద్ తెలిపారు. సూర్యాపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. రానున్న రోజుల్లో ఉద్యోగ సమసాధనలో పోటీతత్వం విఫరీతంగా పెరిగిపోతుందని నైపుణ్యాలు పెంపోందించుకున్న వారిఇక అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలిపారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు మా క్లబ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యక్తిత్వ వికాస శిక్షకులు పూర్ణ శశికాంత్ పిల్లలకు లక్ష్యాలను నేర్చుకోవడం, వాటిని ఎలా సాధించాలో పూర్తిస్థాయిలో శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మిరియాల సుధాకర్, యువ వికాస్ కోఆర్డినేటర్ యరమాద శ్రీనివాసరావు, నూకల వెంకట రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వరరావు, కొండా లక్ష్మారెడ్డి, కొండ సతీష్, గుండా లక్ష్మయ్య, పాశం అనంతరావు, సునీత పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహిస్తుందని వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు సమస్యలను పరిష్కరించాలని డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా శాఖ కార్యదర్శి చిత్తలూరి యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వ సాచివేత ధోరణిని ఖండించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి బొల్లేద్దు వెంకటేశ్వరరావు, పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో డిటిఎఫ్ నిబద్దతతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గొడితాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటయ్య, జిల్లా అడిట్ కమిటి మెంబర్ మన్నూరు నాగన్న, మండవ సైదులు, అంగోతురామ్‌సింగ్, పాల్వాయి బిక్షం, దేవందర్, దుర్గం ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## గొలుసు అపహరించిన కేసులో వ్యక్తికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/ తుంగతుర్తి:** గొలుసును అపహరించిన కేసులో వ్యక్తికి సంవత్సరం జైలు శిక్షను తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మొహ్మద్ గౌస్‌పాషా శుక్రవారం తీర్పును వెల్లడించారు. బాపనా భాయ్ తండా గ్రామవాసి 23/4/2021 వ్యవసాయ పనుల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తుండగా గానుగబండా గ్రామానికి చెందిన పోలేపాక రమేష్ వెనుక నుండి బైకుపై వచ్చి ఆమె మెడపై ఉన్న బంగారు గొలుసును తెంపుకొని పారిపోయాడు ఈ విషయం తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ముద్దాయిని పట్టుకుని కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్ఐ క్రాంతికుమార్ ఛార్జిషీట్ దాఖలు చేయగా పిపి లక్ష్మణ్ నాయక్ సాక్షులను ప్రవేశపెట్టి వాధించారు. వాదనలు విన్న జడ్జి ముద్దాయికి ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు. ఈ కేసులో కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్‌ని అధికారులు అభినందించారు.

## పట్టుదలతో లక్ష్యాలను చేరుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవడం, లక్ష్య సాధనకు పట్టుదలతో నిరంతరం కృషి చేయడంతో ఉన్నత స్థానంలో నిలబడతారని సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శుక్రవారం సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇమాంపేటలో తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ బాలికల కళాశాలను ఎస్‌పి సందర్శించారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి రావాలని, ఉత్తమమైన, ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అందరికి జిల్లా పోలీస్‌శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, రూరల్ ఎస్ఐ బాలునాయక్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షయవ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహడ్):** క్షయవ్యాధి రాకుండా ప్రజలు ముందుగా జాగ్రత్తలు పాటించాలని ఎంపిహెచ్ఇవో భూతరాజు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని మహ్మదాపురం గ్రామ పంచాయతీలో 36 మందికి తెమడ పరీక్షలు సేకరించి సిబినాట్ ల్యాబ్‌కు పంపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా రాత్రి పూట జ్వరం, ఎడతెర్పి దగ్గు, తెమడలో రక్తపుచారలు రావడం, ఆకలి మందగించడం, బరువుతగ్గడం వంటి లక్షణాలు ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, ఎఎన్‌ఎంలను సంప్రదించాలని కోరారు. వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గ్రామాల్లో వర్షకాలంలో నీటి నిల్వలు లేకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనిచో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. అనంతరంప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది లింగల రాజు, ప్రీన్సి, వెంకటరమణ, నాగలక్ష్మి, విజయ, ఇందిర, నాగలక్ష్మి, నాగమ్మ, పంచాయతీ కార్యదర్శి లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## నాటు సారా స్వాధీనం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని వేంకెపల్లి తండా సమీపం లో నాటు సారా తయారు చేసి అమ్ముతున్నారనే సమాచారం మేరకు జటావాత్ ధశరద పొలం వద్ద 3 లీటర్ల నాటు సారా, 9 బస్తాలలో సుమారు 2 క్వింటాళ్ల బెల్లం ,10 కిలోల పటిక స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం కృష్ణారెడ్డి తెలిపారు.

## తప్పులు లేకుండా ఓటర్ లిస్టులను సవరించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** తప్పులు లేకుండా ఓటర్ లిస్టులను పరిశీలించి సవరించుకోవాలని ఆర్డీవో రమణారెడ్డి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణలో భాగంగా బూత్ స్థాయి అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నరేందర్, డిప్యూటి తహశీల్దార్ ప్రశాంత్, ఆర్ఐ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు కట్టేబోయిన శ్రీనివాస్‌యాదవ్, రమేష్, శేఖర్, గోవర్ధన్‌రావు, బూత్‌స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ మెస్ బిల్లులు విడుదల చేయాలి




**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఉన్న పెండింగ్ మెస్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అదనపు జాయింట్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులు చదువుకునే గిరిజన వసతి గృహాల మెస్ చార్జీలు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 4 కోట్ల 59 లక్షల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నారు,వసతి గృహాలను నడపడం కోసం విద్యార్థులకు మెనూ పూర్తిస్థాయిలో అమలు చేయడం కోసం వార్డెన్లు భార్య మెడలో పుస్తెలు తాకట్టు పెట్టి అప్పుల బాధతో తిప్పలు పడుతున్నారు.ఒక పక్క వార్డెన్లు మరోపక్క గిరిజన విద్యార్థులు మేస్ చార్జీలు విడుదల గాక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్, సన్నీ ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ కళాశాలలో వన మహోత్సవం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ,పీజీ కళాశాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ గుండెబోయిన లింగయ్య యాదవ్, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ గుండెబోయిన రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్ మాట్లాడుతూ వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని అన్నారు, ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రతిష్టాత్మకమైనది, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ దారా యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన, జుబేర్, ఎన్, ఎస్ ఎస్, పి ఓ శేఖర్, సుకన్య, రమ్య,రమణ, విజయలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రం సందర్శన

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి మండల కేంద్రంలోనీ భవిత కేంద్రాలను అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు, భవిత కేంద్రంలోని నెల కొన్న సమస్యలను ఇబ్బందులను తెలుసుకొని జరుగుతున్న పనులు యాక్టివిటీ పెయింటింగ్,టాయిలెట్స్ నిర్మాణము, డ్రిల్లింగ్ పనులు , విద్యార్థులకు కావలసిన సదుపాయాలు పరిశీలించారు, పాఠశాలను ప్రారంభించుటకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అనిల్ కుమార్, మండల విద్యాధికారి కె శ్రీనివాస్, స్పెషల్ టీచర్ స్వర్ణ రేఖ , నాగ సిద్ధార్థ కాంప్లెక్స్ సీఆర్పీలు తదితరులు ఉన్నారు.

## ఫిజియోథెరపీ క్యాంపు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ క్యాంపు ను శుక్రవారం ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ జిల్లా కో ఆర్డినేటర్ పెసర్ లింగారెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో మంగళవారం, శుక్రవారం నిర్వహించే ఫిజియోథెరపి క్యాంపును మండల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతి మండలంలో భవిత కేంద్రం, సీడబ్ల్యూఎస్ ఎన్ ఫ్రెండ్లీ టాయిలెట్స్ కోసం 9లక్షలలు మంజూరు చేయగా స్థల పరిశీలిన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపి డాక్టర్ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్నలత, స్పెషల్ ఎడ్యుకేటర్ టీచర్ సుచరిత, ఐఈఆర్పి సత్యం, సిఆర్పి లింగయ్య, మండ ఎంఐఎస్ నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ హనీపు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్‌డైరీ పాల సంఘం చైర్మన్‌గా అక్బర్



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామ మదర్ డైరీ పాల సంఘం చైర్మన్‌గా శుక్రవారం ఎండి అక్బర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా చొప్పరి శ్రీశైలం, ఆది వెంకటరాములులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్ అక్బర్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, రైతులకు ప్రభుత్వం తరుపున వచ్చే సబ్సిడి పై గడ్డి, తవుడు, మందులు తదితర వాటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సోమ నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు స్వామి, పాలసంఘం మాజీ చైర్మన్ యాదయ్య, నాగరాజు, కాంగ్రెస్ నాయకులు, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**ప్రజాపక్షం/డిండి;** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దతండా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే పెద్దతండా గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు పెద్దతండా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ పెద్దతండా గ్రామ శాఖ అధ్యక్షులు కాట్రావత్ రమేష్‌నాయక్ అన్నారు. శుక్ర వారం రమేష్‌నాయక్ ప్రజాపక్షం ప్రతినిధితో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడిన పెద్దతండా గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో పెద్దతండా గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రమేష్‌నాయక్ పెద్ద తండా గ్రామ పంచాయతీ ప్రజలకు తెలిపారు.

## కాంగ్రెస్ సమరభేరి సభకు శ్రేణులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైద్రాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి నాయకుల సమ్మేళనానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి బయలుదేరిన నాయకుల వాహనాలను శుక్రవారం ఉదయం స్థానిక ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్లలో బయలు దేరి వెళ్లారు.

**ప్రజాపక్షం/హాలియా:** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన భారీ బహిరంగ సభకు అనుముల మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాదులో నిర్వహిస్తున్న జై బాబు, జై భీమ్, జై సంవిధాన్‌లో పాల్గొనేందుకు పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** హైదరాబాద్ ఎల్బీ నగర్ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు తిరుమలగిరి కాంగ్రెస్ మండల నాయకులు అధిక సంఖ్యలో శుక్రవారం తరలి వెళ్లారు,ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారనిన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జరుపల శౌరి నాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు సూరి నాయక్, మండల నాయకులు నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, తారాసింగ్, మోతి నాయక్, బాలు నాయక్, మాంగ్త నాయక్, హనుము నాయక్,బిక్కు, లాలు,రమేష్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభకు మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికిశుక్రవారం మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల మున్సిపాలిటీలోని గ్రామ కమిటీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎల్‌బి స్టేడియంలో నిర్వహిస్తున్న జై బాపూ జై భీమ్ జై సమ్మిదాన్ సమావేశానికి బీబీనగర్ మండలం నుండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు సహా ఎల్బీ స్టేడియానికి చేరుకున్నారు













**ప్రజాపక్షం/డిండి;** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిడి శివచరణ్‌రెడ్డితో కలిసి అఖిల భారత కాంగ్రెస్ కమిటి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మి తిరుపతినాయక్.



# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

**ప్రజాపక్షం/యాదాద్రి** :మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి, కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్యామ్ సుందర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్ మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.









**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్ :** మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశ య్య ప్రజా సేవే లక్ష్యంగా తమ రాజకీయ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ వారి సేవలను కొనియాడారు. శుక్రవారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్,డిసిఆర్బి సీఐ శ్రీను,ఆర్ఐ సంతోష్,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాప్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొనిజేటి రోశయ్య గారి జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, మారగోని నవీన్ గౌడ్, అల్లి సుభాష్ యాదవ్, కత్తుల కోటి, వజ్జ రమేష్ యాదవ్, మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం దివంగత నేత కొణిజేటి రోశయ్య రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. రోశయ్య జయంతిని పురస్కరించుకోని శుక్రవారం వాసవీ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, నాగరాజు, జైని రాములు, పాండు రంగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య అజాతశత్రువు, అందరివాడని, రాజకీయాలలో ఆపరచాణక్యుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక మంత్రి పేరు సంపాదించారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతి, కరుణాకర్, రమేష్‌నాయుడు, వీరమల్లు, శ్రీనివాస్, దేవేందర్, వెంకన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొనిజేటి రోషయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపిడివో ఎస్.పి వెంకన్న. ఈకార్యక్ర మంలో ఏపివో జయరాజ్, సినియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్లు నవీన్‌కుమార్, వివేక్‌కుమార్, సిబ్బంది చంద్రశేఖర్, జంగయ్య, శివాజీ, అజయ్, సురేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం లో మాజీ సిఎం రోషయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తహశీల్దార్ ఆం జనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మాజీ సీఎం కె.రోశయ్య జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషగిరిశర్మ రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ జి.శ్రీనివాస్ మాజీ సీఎం రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కణాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పాషా, జూనియర్ అసిస్టెంట్ ఫెరోజ్, మణి, క్రాంతి, చారి, ఏపీవో కళావతి, రేణుక, డీఈఈ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, ఏఈ నవీన్, శానిటరి ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, టీపీబీవో చరణ్‌తేజ, సుష్మా, దయాకర్‌రెడ్డి, మెప్మా టీఎంసీ బక్కయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.





## హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** హైదరాబాద్‌లో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే సమర భేరీ సభకు ఖమ్మం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు తరలి వెళ్లారు. శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్‌బి స్టేడియంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమరభేరీ సభకు ఖమ్మం నగరంతో పాటు రఘునాథపాలెం మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయం వద్ద హైదరాబాద్ వెళ్లే బస్సులకు మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ వెళ్లే నాయకులకు, కార్యకర్తలకు మార్గ మధ్యలో భోజన వసతిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సారధ్యంలో ఏర్పాటు చేశారు. తుమ్మల యుగంధర్ దగ్గర ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.




## రేపు పుస్తకావిష్కరణ సభ

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఏనుగు కిషోర్‌బాబు రచించిన మూడు పుస్తకాల ఆవిష్కరణ సభ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం జెడ్పి మీటింగ్ హాల్‌లో జరగనుంది. కిషోర్ బాబు రచించిన అడ్డుగోడలు, నడుస్తున్న చరిత్ర, కిషోర్ శతకం పుస్తకాల ఆవిష్కరణ సభకు ప్రముఖ కవి, జర్నలిస్టు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు బెల్లం కొండ ప్రసేన్ అధ్యక్షత వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, ముఖ్య అతిథులుగా కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పోపూరి రవిమారుత్, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవి లెనిన్ శ్రీనివాస్ హాజరుకానున్నారు. ఈ పుస్తకాలను కవి, అనువాదకులు శ్రీవచన జనార్ధనా సూరి పరిచయం చేయనున్నారు. సాహిత్య ప్రియులు హాజరై ఈ పుస్తకావిష్కరణ సభను జయప్రదం చేయాలని పుస్తకావిష్కరణ కమిటీ కోరింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**ప్రజాపక్షం/ బోనకల్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండల పరిధిలోని రావినూతల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని కలకోట గ్రామానికి చెందిన విఆర్‌ఎ వెంగళ అప్పయ్య(45) విధుల నిర్వహణలో భాగంగా బైకుపై కార్యాలయానికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన గేదెను ఢీకొనగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పయ్యకు త్రీవ గాయాలయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుంగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అప్పయ్య మృతితో వారి కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## హైదరాబాద్ తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** హైద్రాబాద్‌లో ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే అధ్యక్షతన శుక్రవారం జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమానికి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బస్సుయాత్రను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హైద్రాబాద్‌కు తరలివెళ్లారు.



## పేరువంచ హైస్కూల్‌లో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు వితరణ

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి ప్లేట్లు, గ్లాసులను ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని మెదక్ ఎక్సైజ్ సీఐ మేచర్ల రాధా శుక్రవారం పంపిణీ చేశారు. పూర్వ విద్యార్థిని మేచర్ల రాధా అక్కయ్య మేచర్ల సుజాత జ్ఞాపకార్థం గ్లాసులు, ప్లేట్లు అందించినట్లు ఎక్సైజ్ సిఐ మేచర్ల రాధా తెలిపారు. ప్లేట్లు, గ్లాసులు అందించి హై స్కూల్ విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని మేచర్ల రాధా ఆకాంక్షించారు. మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా హై స్కూల్ ఉపాధ్యాయులు సిఐ మేచర్ల రాధను, తల్లిదండ్రులుమల్లేశ్వరరావు, మరియమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్‌ఎం సుదర్శన్ రావు, ఉపాధ్యాయులు ఎండి మౌలాలి, జ్యోతి, సర్వేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర వీళ్ళ మోహన్ రెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

